# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY | 6.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+16/12 Pages: 16 +16/12 | సంపుటి (Volume): 13 | సంచిక (Issue): 102 వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline















# బడి పిల్లల భవితకు వరం..

# బలవర్ధకమైన ఉపాహారం..

## మరో మానవీయ పథకానికి నేటి నుంచే శ్రీకారం

**1 నుంచి 10వ తరగతి వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 20 లక్షల మంది పిల్లలకు ఉదయం పూట ఉపాహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం**

ప్రియమైన ప్రజలారా..

తెలంగాణ ప్రభుత్వం మీ పిల్లల చదువుతోపాటు, వారి శ్రేయస్సు గురించి చాలా శ్రద్ధ వహిస్తున్నది. 'తొలిమెట్టు', 'ఉన్నతి', 'లక్ష్య' వంటి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యాశాఖ విద్యాప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తున్నది. అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వర్కుబుక్స్, నోట్‌బుక్స్‌ను కూడా అందజేస్తున్నది.

**ఉదయం చక్కని ఉపాహారం..**
**మధ్యాహ్నం సన్నబియ్యం అన్నం..**

తెలంగాణ ప్రభుత్వం కడుపునింపే ప్రభుత్వం. పిల్లల కడుపు నిండితేనే మేధస్సు చురుకుగా ఉంటుంది, చదువు చక్కగా మనసున పడుతుంది. పుష్టికరమైన ఆహారం లభించడం వల్ల వారి శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా జరుగుతుంది. అందుకనే ప్రభుత్వం బడులలో, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెడుతున్నది. ఇప్పుడు దానికి తోడుగా 1వ తరగతి నుంచి, 10వ తరగతి వరకు విద్యార్థులందరికీ ఉదయం బడికి రాగానే పుష్టికరమైన ఉపాహారాన్ని అందిస్తూ .. శక్తిమంతమైన భవిష్యత్ తరాన్ని తయారుచేస్తున్నదని తెలియజేయడానికి నేను ఎంతగానో సంతోషిస్తున్నాను.

**రాష్ట్రంలోని 20 లక్షల మంది పిల్లలకు ప్రయోజనం..**

సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 20 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. వారిలో పౌష్టికాహార లోపాలు తొలగిపోవడంతోపాటు, డ్రాపౌట్స్ సమస్యను తగ్గిస్తుంది. పిల్లలకు చదువులో ఏకాగ్రత పెరుగుతుంది. ప్రతి ఉషోదయం వారి అందమైన చిరునవ్వులతో వికసిస్తుంది.

శుభాభినందనలతో...

మీ...

K. [signature]

**కె.చంద్రశేఖర్‌రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం










### పథకం ముఖ్యఉద్దేశాలు

| | | | |
|---|---|---|---|
| పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం | బడిపిల్లల హాజరును మెరుగుపరచడం | డ్రాపౌట్స్‌ను తగ్గించడం | పిల్లల సామర్థ్యాన్ని మెరుగుపరచడం |

- విద్య, పంచాయతీరాజ్, మహిళా, శిశుసంక్షేమం, ఆరోగ్యశాఖల సమన్వయం
- మొబైల్ యాప్, ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా పర్యవేక్షణ, ట్రాకింగ్

**విద్యాశాఖ, తెలంగాణ ప్రభుత్వం** | **తెలంగాణ ఆచరిస్తున్నది... దేశం అనుసరిస్తున్నది**

జారీ చేసినవారు స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం